'విచారణ చేపట్టాలి'

మాట్లాడుతున్న మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్

కార్పొరేషన్, డిసెంబర్ 20: నగరపాలక సంస్థలో కొనసాగుతున్న స్మార్ట్‌సిటీ అభివృద్ధి పనులపై విచారణ చేపట్టి, అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ డిమాండ్ చేశారు. స్థానిక తారక హోటల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నగరంలో స్మార్ట్‌సిటీ కింద రూ.1800 కోట్లతో ప్రతిపాదనలు చేశామన్నారు. వీటిలో వెయ్యి కోట్లతో చేపట్టిన పనుల్లో అవినీతి జరిగిందన్నారు. స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు కోసం తాము నగరంలో 80వేల మందితో మీటింగ్ పెట్టి ప్రజల అభిప్రాయం తీసుకున్నామన్నారు. వారితో నిర్వహించిన సమావేశాల్లో అనేక తీర్మానాలు చేశామని, కానీ అవి ఏవి కూడా అమలు కావడం లేదన్నారు. కలెక్టర్ స్పందించి అభివృద్ధి పనులపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న విజిలెన్స్ తనిఖీలు

కార్పొరేషన్, డిసెంబర్ 20: నగరపాలక సంస్థలో స్మార్ట్‌సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులపై విజిలెన్స్ అధికారుల తనిఖీలు కొనసాగుతున్నాయి. హౌసింగ్‌బోర్డు కాలనీలో స్మార్ట్‌సిటీ కింద రూ. 53 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు, పుట్‌పాత్‌లు, వీధి దీపాల ఏర్పాటు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టారు. వీటిలో ఇప్పటికే పలు రోడ్లు పగిలిపోగా, మరికొన్ని ప్రాంతాల్లో పుట్‌పాత్‌లు కూలిపోతున్నాయి. పలు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాగా, వీటన్నింటిపై ఫిర్యాదులు అందడంతో విజిలెన్స్ అధికారులు ప్రస్తుతం రోడ్ల నాణ్యతపై తనిఖీలు చేస్తున్నారు. మంగళవారం, బుధవారం పలు రోడ్లలో రోడ్ కటింగ్ చేసి పరీక్షల కోసం తీసుకెళ్లారు. వీటితో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో స్మార్ట్‌సిటీ కింద చేపట్టిన అభివృద్ధి పనుల విషయంలో విజిలెన్స్ అధికారులు దృష్టి సారిస్తారా లేక హౌసింగ్‌బోర్డు కాలనీతోనే సరిపెడుతారా అన్న చర్చ సాగుతోంది. మరోవైపు వివిధ పార్టీల నాయకులు, కార్పొరేటర్లు సైతం స్మార్ట్‌సిటీ పనులపై విమర్శలు చేయడంతో ఈ విషయం ఎక్కడి వరకు సాగుతుందోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, నగరంలో అభివృద్ధి పనులపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేస్తుండడంతో నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగంలో కలకలం మొదలైంది. అయితే ప్రస్తుతం హౌసింగ్‌బోర్డు కాలనీలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు సాగడంతో ఇతర డివిజన్లలో చేపట్టిన పనులపై కూడా ఫిర్యాదులు చేసేందుకు పలువురు కార్పొరేటర్లు సిద్ధం అవుతున్నారు.

వాగేశ్వరీలో అలరించిన స్వాగతోత్సవం

తిమ్మాపూర్, డిసెంబర్ 20: రామకృష్ణకాలనీలోని వాగేశ్వరీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంసీఏ విభాగం ఆధ్వర్యంలో 'అల్గోరిజా-23' పేరిట బుధవారం నిర్వహించిన స్వాగతోత్సవం అలరించింది. కళాశాల సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ డీ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు వినోద్, ప్రకాశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, హెచ్‌వోడీ డాక్టర్ బాపూజీ పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

• రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్

కలెక్టరేట్, డిసెంబర్ 20: పార్లమెంట్ ఎన్నికలకు ఓటరు జాబితా తయారీతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం కలెక్టర్లు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించి ఫాం 6, 7, 8లలో పెండింగ్ ఉన్న వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన గడువులోగా ఓటరు జాబితాలు పూర్తి చేయాలన్నారు. జాబితాలో పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. అర్హులంతా ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలన్నారు. ఇందుకోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, మార్పులు, చేర్పుల కోసం చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని వెల్లడించారు. కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డీఆర్‌వో పవన్‌కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ రమేశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డీఐజీ రమేశ్ నాయుడును సన్మానిస్తున్న సీపీ మహంతి

బదిలీపై వెళ్తున్న డీఐజీకి వీడ్కోలు

రాంనగర్, డిసెంబర్ 20: డీఐజీ రమేశ్ నాయుడు బదిలీపై వెళ్తుండగా కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం సీపీ అభిషేక్ మహంతి, పోలీసులు అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. డీఐజీని శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ పరిపాలన రాజు, ఏసీపీలు శ్రీనివాస్, నరేందర్, విజయ్‌కుమార్, మాధవి, వేణుగోపాల్, ప్రతాప్, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

భాస్కర్ రెడ్డికి నివాళి

చిగురుమామిడి, డిసెంబర్ 20: ముదిమాణిక్యం గ్రామంలో బుధవారం సింగిల్ విండో డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకుడు ఎడవెల్లి భాస్కర్ రెడ్డికి సంతాప సభ ఏర్పాటు చేశారు. కాగా, భాస్కర్ రెడ్డి చిత్రపటానికి ఎంపీపీ కొత్త వినిత-శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ జక్కుల రవి, ఎంపీటీసీ ఆలేటి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య, అందె స్వామి, కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ గూడూరి అనిత, అధికారులు అనిల్, నర్సయ్య, సిబ్బంది, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బట్టల పంపిణీ

కార్పొరేషన్, డిసెంబర్ 20: నగరంలోని 35వ డివిజన్‌లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రిస్మస్ సందర్భంగా కార్మికులకు దుస్తులు అందజేసినట్లు తెలిపారు.

బీఎల్వోలకు శిక్షణ

జమ్మికుంట, డిసెంబర్ 20: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులకు బుధవారం తహసీల్దార్ రజినీ ఆధ్వర్యంలో ఎన్నికలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఓటరు జాబితా, కొత్త ఓటర్ల నమోదు, సవరణ, పోలింగ్ బూత్ నిర్వహణ, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఇక్కడ రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులున్నారు.

ఇల్లందకుంట : మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల విధులపై బూత్‌స్థాయి అధికారులకు అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనర్ సత్యం, తహసీల్దార్ రాణి, నాయబ్ తహసీల్దార్ వరలక్ష్మి, ట్రైనర్ భాస్కర్‌రెడ్డి, ఆర్ఐ రవి, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

తిమ్మాపూర్ రూరల్, డిసెంబర్ 20: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చారు. తహసీల్దార్ కనకయ్య, అధికారులు అమర్‌నాథ్ రెడ్డి, తిరుపతిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్ సాగుపై క్షేత్ర పరిశీలన

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 20: చెర్లభూత్కూర్ గ్రామంలో పలువురు రైతులు డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి సాగు చేస్తుండగా అమెరికా అగ్రికల్చర్ రీసోర్స్ పీహెచ్‌డీ స్కాలర్ స్టీఫెన్ పరిశీలించారు. ఏఈవోలు స్వర్ణలత, ప్రణవి, సర్పంచ్ దబ్బెట రమణారెడ్డి, ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, తదితరులున్నారు.

ప్రభుత్వ దవాఖానలో విచారణ

విద్యానగర్, డిసెంబర్ 20: కరీంనగర్ ప్రభుత్వ దవాఖానలో అభివృద్ధి కమిటీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణప్రసాద్‌తో సహా ఐదుగురు వైద్యులపై చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కాగా, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి లలితా దేవి బుధవారం దవాఖానలో విచారణ చేపట్టారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

సైదాపూర్, డిసెంబర్ 20: సోమారం మోడల్ స్కూల్ విద్యార్థులు రాకేశ్, హరిచరణ్ జిల్లా స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులను ప్రిన్సిపాల్ పర్వాన, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్, కరాటే మాస్టర్ రాజిరెడ్డి, పీడీ ఉయ్యాల విష్ణువర్ధన్ అభినందించారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను సత్కరిస్తున్న వేదపండితుడు

తిమ్మాపూర్, డిసెంబర్ 20: మండలంలోని రామకృష్ణకాలనీలో శ్రీ సీతారామాంజనేయ సహిత గంగాభవానీ శంకర ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. వేదపండితుడు ఉరుమడ్ల శ్రీనివాసశర్మ బృందం ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ హాజరై పూజలు చేశారు. ఆలయ అర్చకుడు కిరణ్‌శర్మ ఆయనకు ఆశీర్వచనం చేసి, సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ మీసాల అంజయ్య, ఎంపీటీసీ కిన్నెర సుజాత-సారయ్య, ఉపసర్పంచ్ గుజ్జుల ప్రణీత్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

మల్లికార్జునస్వామి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర, డిసెంబర్ 20 : బూరుగుపల్లిలో శ్రీక్షత్రశాల మల్లికార్జునస్వామి, రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రాణప్రతిష్ఠ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్నాలు, మల్లికార్జున స్వామి కల్యాణం, అగ్ని గుండాలు కార్యక్రమాలు నిర్వహించారు. కాగా, ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇక్కడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, నాయకులు దూలం శంకర్‌గౌడ్, గడ్డం స్వామి, దూలం బాలాగౌడ్, సాయిళ్ల సంతోష్, విలాసాగరం గంగయ్య, లంక హరిబాబు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

ఆటో డ్రైవర్ల నిరసన

నిరసన తెలుపుతున్న ఆటో డ్రైవర్లు

జమ్మికుంట, డిసెంబర్ 20: మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో తాము ఉపాధి కోల్పోతున్నామని జమ్మికుంట పట్టణ, పరిసర ప్రాంతాల ఆటో యూనియన్ల నాయకుల ఆధ్వర్యంలో బుధవారం నిరసన ర్యాలీ తీశారు. అనంతరం తహసీల్దార్ రజినీకి వినతి పత్రం అందజేశారు. ఆయా సంఘాల నాయకులు, కార్మికులు శ్రీను, బద్రి, బాలు, రాము, అన్వేష్, అఫ్సర్, మల్లయ్య, శ్రీనివాస్, తదితరులున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

గంగాధర, డిసెంబర్ 20 : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీరాం మధుకర్ అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజాప్రతినిధుల సహకారంతో కొత్త ప్రభుత్వంలో సరికొత్త అభివృద్ధితో ముందుకెళ్తామన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామన్నారు. అందరి సహకారంతో చొప్పదండి నియోజక వర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యేను ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, ఉద్యోగులు పూలమాలలు, శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపీపీ కంకణాల రాజ్‌గోపాల్‌రెడ్డి, తహసీల్దార్ రమేశ్‌బాబు, ఎంపీడీవో ఎన్ఆర్ మల్లోత్, సీడీపీవో కస్తూరి, ఎంపీటీసీలు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌పై ఫిర్యాదు

కలెక్టరేట్, డిసెంబర్ 20: నగరంలోని అర్బన్ సీడీపీవో పరిధిలో గల కొత్తపల్లి సెక్టార్‌లో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి సెంటర్‌లో నిర్వహించాల్సిన పనులను తన ఇంటిలో చేయాలంటూ ఒత్తిడికి గురిచేస్తున్నదని, మాట వినకుంటే భయభ్రాంతులకు గురిచేస్తున్నదని సీడీపీవో కార్యాలయంలో బుధవారం అంగన్‌వాడీ టీచర్లు ఫిర్యాదు చేశారు. తమపై లేని పోని ఆరోపణలు చేస్తూ, ఇబ్బందులకు గురి చేస్తున్నదని అధికారుల ఎదుట వాపోయారు. కార్యాలయ వేళలతో సంబంధం లేకుండా పగలు, రాత్రి తేడా లేకుండా నానా ఇక్కట్లకు గురిచేస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే, డీడబ్ల్యూవోకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా, సంబంధిత అధికారి లేకపోవడంతో అర్బన్ ప్రాజెక్టు కార్యాలయంలో ఫిర్యాదు పత్రం అందజేసినట్లు పలువురు అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. ఈ విషయమై డీడబ్ల్యూవో ను వివరణ కోరగా తనకు గతంలో ఫిర్యాదు చేశారని, తాజాగా తాను అందుబాటులో లేకపోవడంతో సీడీపీవోకు ఫిర్యాదు చేసినట్లు తెలిసిందన్నారు. వచ్చిన ఫిర్యాదును పరిశీలించి, వాస్తవాలు సేకరించి, బాధ్యులపై చర్యల కోసం ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.

యూత్ ఫెస్టివల్ నిర్వహణపై సమావేశం

కొత్తపల్లి, డిసెంబర్ 20 : జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 27న నిర్వహించే యూత్ ఫెస్టివల్‌పై యువజన సంఘాల ప్రతినిధులతో డీవైఎస్‌వో బుధవారం సమావేశం నిర్వహించారు. అనంతరం పలు మండలాలకు ఇన్‌చార్జులను నియమించారు. ఈ సమావేశంలో యువజన సంఘాల ప్రతినిధులు శేఖర్, విష్ణు, అజయ్‌కుమార్, వసంత్, శ్రీనివాస్, ప్రశాంత్, శివ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆలయ కమిటీ సభ్యులు

చొప్పదండి, డిసెంబర్ 20: పట్టణంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను బుధవారం దుర్గమ్మ ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 23 నుంచి నిర్వహించే విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఇక్కడ నాయకులు కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, ముద్దం తిరుపతి గౌడ్, ఆలయ కమిటీ నిర్వాహకులు చీకట్ల లచ్చయ్య, గుర్రం మల్లారెడ్డి, పెరుమండ్ల గంగయ్య గౌడ్ తదితరులున్నారు.

ద్విచక్ర వాహనాల ర్యాలీ

విద్యానగర్, డిసెంబర్ 20: మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్స్ దేశవ్యాప్త సమ్మెను పురస్కరించుకొని బుధవారం పట్టణంలో మెడికల్ రిప్రజెంటేటివ్స్ ద్విచక్ర వాహనాల ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి చీకోటి శ్రీధర్, రాష్ట్ర నాయకులు మురళి, గుండా శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరసింహారెడ్డి, అంజయ్య మిరుపాల, ఉపాధ్యక్షుడు నరేందర్, సహాయ కార్యదర్శి రమేశ్, కోశాధికారి వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

కొత్తపల్లి, డిసెంబర్ 20: కొత్తపల్లి పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను డీఈవో సీహెచ్ వీఎస్ జనార్దన్‌రావు మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు బోధించే ప్రతి విషయాన్ని ఏకాగ్రతతో అర్థం చేసుకోవాలని సూచించారు.

ఆర్యవైశ్య సంఘం పట్టణ ఉపాధ్యక్షుడిగా సురేశ్

సురేశ్‌కు నియామక పత్రం అందజేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

కార్పొరేషన్, డిసెంబర్ 20: కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా కొడిత్యాల సురేశ్, పట్టణ ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా సాయికన్నను నియమించినట్లు సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ తెలిపారు. ఈ మేరకు వైశ్యభవన్‌లోని సంఘ కార్యాలయంలో బుధవారం వారికి నియామకపత్రాలు అందజేశారు. సంఘం నాయకులు వెంకటేశ్, మల్లికార్జున్, వెంకటరమణ, శ్రీకాంత్, సంతోష్, రాజు, కిషన్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Jammikunta Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to Gajavelly Madhusudhan, S/o: Eedappa, Age: 50 years, Occ: Business, R/o: H.No. 2-9-44/7, Jammikunta village and mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 (Five days) days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Jammikunta Municipality limits the survey number 286, a vacant plot to an extent of 302.50 Square yards its equivalent to an extent of 252.89 Square meters, within the boundaries, bounded on:
North: Plot of R. Krishna Reddy,
South: Plot of S. Bhadraiah,
East: Land belongs to F.C.I,
West: Road leads to Korapally
Is situated Jammikunta village and mandal of Karimnagar dist.
Date: 20-12-2023

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Bandari Srikanth, S/o: Rajaiah, Age: 31 years, Occ: Toddy topper, R/o: H.No. 3-59/2, Renikunta village Thimmapur mandal of Karimnagar dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

In Renikunta village, a RCC roof house bearing number 3-59/2 constructed house was to an extent of 360.00 Square fees, open place total to an extent of 303.68 Square yards or 255.09 Square meters, within the boundaries
East: House of Bandari Parusharamulu
West: Open place of Nallala Malla Reddy and House of Bandari Sampath
North: House of Karra Muthaiah and Balaiah
South: CC Road
Is situated Renikunta village and Thimmapur mandal of Karimnagar dist.
Date: 20-12-2023

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

దేశ సేవ చేసేందుకు ముందుకు రావాలి

ఎన్‌సీసీ కెడెట్లతో లెఫ్టినెంట్ కల్నల్ రాకేశ్వర్ జస్వాల్, కళాశాల చైర్మన్ రమేశ్‌రెడ్డి తదితరులు

తిమ్మాపూర్, డిసెంబర్ 20: విద్యార్థులు దేశ సేవ చేసేందుకు ముందుకు రావాలని లెఫ్టినెంట్ కల్నల్ రాకేశ్వర్ జస్వాల్ పిలుపునిచ్చారు. ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య కళాశాలలో ఏర్పాటు చేసిన 'శ్రీ చైతన్య డిఫెన్స్, స్పోర్ట్ అకాడమీ'ని బుధవారం ఆయన విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అకాడమీని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు, అకాడమీ ఇన్‌చార్జులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న వెంకటేశ్

తెలంగాణచౌక్, డిసెంబర్ 20: రాజ్యాంగం కల్పించిన హక్కులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేశ్ పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్ భవనంలో బుధవారం వనిత మైత్రీ పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పోలీస్, న్యాయవాదులు, కమ్యూనిటీ సభ్యులు, సఖీ సెంటర్ అధికారుల సమక్షంలో జిల్లా స్థాయి అడ్వకేసి మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో న్యాయవాది హేమంత్‌పటేల్, షీటీమ్ పోలీస్ అధికారి విజయ, మహిళా పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ ఉమారాణి, సఖీ జిల్లా అధికారి లక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్ రాజు ఉన్నారు.

కొనసాగుతున్న మహా చండీ యాగం

పూజలు చేస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి దంపతులు

హౌసింగ్‌బోర్డు కాలనీ, డిసెంబర్ 20: దేశరాజ్‌పల్లిలోని అల్ఫోర్స్ పాఠశాలలో నిర్వహిస్తున్న మహారుద్ర సహిత సహస్ర మహా చండీ యాగం బుధవారం నాలుగో రోజు కొనసాగింది. అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో నగర ప్రముఖులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

హుజూరాబాద్‌టౌన్, డిసెంబర్ 20: పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాల విద్యార్థి నిమ్మటూరి మిధున, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి మల్లెల నిఖిత జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గీతాషాజు, తిరుమల తెలిపారు. విద్యార్థులను మాంటిస్సోరి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ జీవీకే భరత్‌కుమార్, హెచ్ఎం తిరుమల, వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్ సారయ్య తదితరులు అభినందించారు.

విద్యార్థికి అభినందన

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ విమల

తిమ్మాపూర్, డిసెంబర్ 20: మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి రావుల మనిస్వి ఇటీవల కర్ణాటక రాష్ట్రం టిప్టూర్ జిల్లాలో జరిగిన 33వ జాతీయ స్థాయి సబ్ జూనియర్స్ ఖోఖో పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మనిస్విని ప్రిన్సిపాల్ విమల, పీఈటీ శ్రీలేఖ, ఉపాధ్యాయులు అభినందించారు.

క్రీడోత్సవాల నిర్వహణ కో-ఆర్డినేటర్‌గా పీడీ ఎంపిక

హుజూరాబాద్‌టౌన్, డిసెంబర్ 20: రాష్ట్రస్థాయి క్రీడోత్సవాల నిర్వహణ కో-ఆర్డినేటర్‌గా హుజూరాబాద్‌జడ్పీ హెచ్ఎస్ (బాలికలు) పీడీ సొల్లు సారయ్య ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు తిరుమల బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీడీకి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

గణిత శాస్త్ర దినోత్సవం

కార్పొరేషన్, డిసెంబర్ 20: నగరంలోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం గణిత శాస్త్ర దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామకృష్ణ, ఎస్‌బీఐ మేనేజర్ సంపత్, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వంగల శ్రీనివాస్, గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ అర్చన, డాక్టర్ కొమురయ్య, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ పవన్‌కుమార్, తిరుపతి, వనిత, పరశురాం, మహేందర్, గణిత శాస్త్ర విభాగాధిపతి సత్యనారాయణ, రామచ